సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణమే ఏకైక లక్ష్యం

- ఆ ప్రాజెక్టు నిర్మాణంతో జిల్లా సస్యశ్యామలం ఖాయం
- విజన్ ఉన్న నేత సీఎం కేసీఆర్
- ఉమ్మడి జిల్లాను అభివద్ధి చేసే అవకాశం ఇచ్చింది సీఎం కేసీఆర్
- ఆయన వల్లనే జిల్లా సమగ్రాభివద్ధి సాధ్యం
- అవకాశం వచ్చినప్పుడల్లా ఉమ్మడి జిల్లాను అభివద్ధి చేశా
- వాజేడులోని ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంప్రతినిధి, నవంబర్ 10(విజయంన్యూస్): సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణమే నాకు ఏకైక లక్ష్యమని, ఆ ప్రాజెక్ట్ నిర్మాణం కోసమే సీఎం కేసీఆర్ తో టీఆర్ఎస్ పార్టీలో సహజీవనం చేస్తున్నానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ములుగు జిల్లా వాజేడు మండలంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి వెళ్లిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పై ప్రసంశలు కురిపించారు. సీఎం కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడని, ఆయన ఎంతో ముందు చూపుతో పనులు చేస్తాడని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కావాలంటే సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా కావాలంటే సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి స్థాయిలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదం ఉండాలన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలంలోనే పనులు పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఇది కేవలం యాదృశ్చకమని అన్నారు. వెంకటాపురం నేను వచ్చినప్పుడు ప్రసాద్, వర్మ, శ్రీనివాస్ రాజు నన్ను కలిసి మాకు ఇన్ని పనులు చేశారు, మా గ్రామానికి వచ్చి భోజనం చేసి వెళ్లి పోవాలని పదేపదే అడుగుతుంటే మంత్రిగా ఉన్నప్పుడు అవకాశం కుదరలేదు. పావురాల వాగు, కిష్టాపురం వాగు, లోట్టిపిట్టగండి లాంటి వాగులపై వంతెనలను నిర్మాణం చేశాను. మరో వంతెన నిర్మాణం చేయాల్సి ఉందని, అది పూర్తి చేసేవరకు వదిలను. మీరు నాకు 40ఏళ్లుగా మీ గుండెల్లో నన్ను పెట్టుకుని దాచుకున్నారు. అందుకు ధన్యుడ్ని అని అన్నారు. భోజనానికి రమ్మని రాజు రమ్మంటే పదిమంది వస్తామని చెప్పాము, ఐదువేల మంది వచ్చాము. ఆత్మీయ సమ్మెళనం పేరుతో ఇక్కడ అందరితో కలిసే అవకాశం ఇచ్చినందకు అన్నదాతకు సుఖీభవ అని అన్నారు. మిమ్మల్ని కలుసుకునే అవకాశం ఆ శ్రీరామచంద్రుడు కల్పించారని, మీ ఆలోచనలకు తగ్గట్లుగా, 40ఏళ్లపాటు నిబద్ధతో, నికచ్చిగా పనిచేశానో, అదే విధంగా రాబోయే రోజుల్లో కూడా ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. నేను రాష్ట్రంలో, జిల్లాలో ఎక్కడికి వెళ్లిన మీరు ఈ పని చేశారని చెబుతుంటే నాకు చాలా సంతోషంగా ఉంటుందన్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి వచ్చినప్పుడు కూడా భద్రాచలం గోదావరి కరకట్ట గురించి ప్రజలు చెబుతుంటే చాలా సంతోషమనిపించిందన్నారు. అంతకంటే నా జన్మకు ఇంకేముందన్ని అన్నారు. మూడు మండలాల ప్రాజెక్టు ఆగిపోతే సీఎం కేసీఆర్ తో మాట్లాడి అనుమతులు

తీసుకుని పూర్తి చేశామన్నారు. వెంకటాపురం మండలంలో పాలెం వాగు, గుండ్ల వాగు, తాళిపేరు ప్రాజెక్టులను పూర్తి చేశామన్నారు. జిల్లాను తడుపుకుంటూ సముద్రంలోకి పోతున్న గోదావరి జలాలను వాడుకోవాలనే నా చిరకాల కోరిక తీరే సమయం రానే వచ్చిందన్నారు.

నా లక్ష్యం సీతారామప్రాజెక్ట్ నిర్మాణం

ఉమ్మడి జిల్లాను తాకుతూ తుడుపుకుంటూ వెళ్తున్న గోదావరి నీటిని ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క గ్రామానికి గోదావరి నీటిని అందించడమే ఏకైక లక్ష్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆ ప్రాజెక్టు కోసం గతంలోనే అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టును పూర్తి చేయాలని అనుకున్న సందర్భంలో ఎన్నికలు రావడం, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు చిందరమందరగా చేసేయడంతో నా కల కలగానే మిగిలిపోతుందని భయపడేవాడనని అన్నారు. నా కల తీర్చే నాయకుడు సీఎం కేసీఆర్ మాత్రమేనని భావించానని, ఇంతలో సీఎం కేసీఆర్ నాకు ఆహ్వానం పంపించి నువ్వు నా క్యాబినెట్ లో కొనసాగాలి, తద్వారా నీ కల సాకారం చేసే బాధ్యత నాది అని చెప్పారని, ఆ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామినిచ్చారని తెలిపారు. అదే మాటగా సీఎం కేసీఆర్ నిధులను మంజూరు చేయడం, క్లియర్ చేయడం, పనులుప్రారంభం కావడం మనమంతా సూచిందేనన్నారు. సీతారామా ప్రాజెక్టు పూర్తి అయితే ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు. వెనుతిరిగి చూడాల్సిన అవసరం ఉండబోదని మాజీ మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. సీతారామప్రాజెక్టు నుంచి లంకాసాగర్, తాళిపేరు ప్రాజెక్టు కో, వైరా, పాలేరు జలాశయాల వరకు సాగునీటిని అందుకునే అవకాశం ఉంటుందని, రెండు పంటలు సమ్రుద్ధిగా పండే అవకాశం ఉందన్నారు.

జాతీయ రహదారుల నిర్మాణం పూర్తెయ్యింది: మాజీ మంత్రి

ఒక వైపు సాగునీటితో సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుండగా, నేను ఆర్అండ్ బీ మంత్రిగా పనిచేసిన సమయంలో జిల్లాకు అనేక జాతీయ రోడ్లను పూర్తి చేసిందన్నారు. ఖమ్మ-సూర్యపేట, ఖమ్మం టూ కురవి రోడ్డు, ఖమ్మంటూ కోదాడ వరకు ఇలా ఐదు జాతీయ రహదారులను మంజూరు చేసిన ఘనత కూడా సీఎం కేసీఆర్ దేనని అన్నారు. ప్రజలు ఇచ్చే ఆశీర్వదానికి నేను రుణపడి ఉంటానని అన్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడే రూ.44వేల కోట్లను సీఎం కేసీఆర్ నిధులు విడుదల చేశారని, ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అయ్యిందేంటే ఆ ఘనత సీఎం కేసీఆర్ దేనని కొనియాడారు.

సీఎం కేసీఆర్‌పై ప్రశంసల జల్లు

వాజేడులో సమావేశం నిర్వహించి తాడోపేడో చూసుకుంటారని అనుకున్న ప్రజలు, నాయకులు ఆలోచించిన తరుణంలో తుమ్మల నాగేశ్వరరావు ఎవరికి ఊహించని ట్వీస్ట్ ఇచ్చినట్టైంది. సీఎం కేసీఆర్ ను తుమ్మల నాగశ్వరరావు ప్రశంసలతో ముంచేత్తారు. ఆయనతోనే అభివద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఆయన విజన్ ఉన్న నాయకుడని, ఆయన ముందుచూపు తత్వం రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు.

ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

బూర్గంపహాడ్, నవంబర్ 10(విజయం న్యూస్): బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్యాధికారి డిసిహెచ్ఎస్ రవి కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఈ వైద్యశాలకు నూతనంగా నలుగురు వైద్యులను నియమించడంతో ఈ వైద్యశాలను ప్రత్యేకించి సందర్శించి డాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ నవీన్ వైద్యశాలకు సంబంధించి పలు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.రోగులకు సరిపడా బెడ్లు లేవని వైద్యశాలను ఆధునీకరించాలని ఆపరేషన్ థియేటర్ ఓపి గది త్రి ఫేస్ కరెంటు ఆపరేషన్ థియేటర్లో ఎయిర్ కండిషన్ వంటి పలు సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరారు

పోడు సర్వేలను పరిశీలించిన
తాసిల్దార్ సురేష్ కుమార్

అశ్వాపురం, నవంబర్ 10(విజయం న్యూస్): పోడు సాగుదారులు సర్వేకు సహకరించాలని తాసిల్దార్ సురేష్ కుమార్ అన్నారు. మొండికుంట,మల్లెలమడుగు గ్రామంలో జరుగుతున్న పోడు భూముల సర్వే తీరును గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా పోడుసాగుదారు లతో మాట్లాడి వారికి పోడు సర్వే పట్ల అవగాహణ కల్పించారు. పోడు రైతులంతా సర్వేకుసహకరించాలని, సర్వే

తీరును వేగవంతం చేయాలని అధికారులకు సూసించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్సి కమిటీ చైర్మన్ గుంపెన శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బిందు, గుమస్తా ఎడెల్లి శ్రీను, పోడు రైతులు పాల్గొన్నారు.

బోధకాల వ్యాధిగ్రస్తులకు
మందుల కిట్స్ పంపిణీ

అశ్వాపురం, నవంబర్ 10,(విజయం న్యూస్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం బోధకాల వ్యాధి గ్రస్తులకు జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ మందుల కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బోధకాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసర ప్రాంతాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి అని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం గ్రామ పంచా యతీ సర్పంచ్ బానోత్ శారద, వైద్య సిబ్బంది జి. వెంకటేశ్వర్లు , పి. కృష్ణయ్య, జి. లింగయ్య నాయక్, డాక్టర్ గోపిలాల్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలుదారునికి భద్రత కల్పించాలి

- వెంకట్రావు మొండి పట్టుదలతో ఈ స్థాయికి వచ్చాడు
- ప్రారంభోత్సవంలో సీపీఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు

ఖమ్మం రూరల్, నవంబర్ 10(విజయంన్యూస్): వినియోగదారుల నమ్మకాన్ని చూరగొని అంచెలంచెలు ఎదిగి అతి కొద్ది సమయంలోనే జిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అగ్రస్థానం నిలిచి, కొనుగోలుదారుల ఆస్తులు భద్రత, భవిష్యత్కు పునాధులు వేస్తున్న శ్రీసిటీ ఫ్రైడ్ యజమాని గరికపాటి ఆంజనేయప్రసాద్ అభినందించదగ్గ వ్యక్తి అని సీపీఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు. గురువారం రూరల్ మండలం ఆరెంపుల పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసిటీ ఫ్రైడ్ వెంచర్ను పువ్వాడ నాగేశ్వరరావు- విజయమ్మ దంపతులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పువ్వాడ మాట్లాడాతూ... శ్రీసిటీ పేరుతో1, 2ను పూర్తి చేసుకుని, శ్రీసిటీ ఫ్రైడ్ అని నూతనంగా ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయం అన్నారు. 1990లో ఆటోనగర్ ఏర్పాటు కోసం తన వద్దకు ఆంజనేయప్రసాద్ వచ్చాడన్నారు. అప్పటి నుంచి వెంకట్రావుతో స్నేహం కొనసాగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో అభివృద్ధిలో పయనించడంతో పాటు మంచి పేరు ప్రఖ్యాతలను తెచ్చుకున్నాడన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రజలను మోసం చేయకుండా న్యాయంగా పని చేసినప్పుడే గుర్తింపు ఉంటుందన్నారు. ఆ గుర్తింపును సాధించిన స్థితిలో వెంకట్రావు ఉండటం సంతోషంగా ఉందన్నారు. వెంకట్రావు, ఆంజనేయప్రసాద్లు చాలా పట్టుదల గల మనుషులని, మొండి పట్టుదల అనేక కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారన్నారు. శ్రీసిటీ గ్రూప్ చైర్మన్ గరికపాటి వెంకట్రావ్ మాట్లాడుతూ.. శ్రీసిటీ ఫ్రైడ్ అనేది కొత్తనామకరణం అని ఇది అన్ని హంగులతో

ఏర్పాటయ్యిందన్నారు. ఆటోనగర్ ఏర్పాటు చేసినప్పుడు అనేక ఇబ్బందులు పడ్డామని అప్పుడు పువ్వాడ గారిని కలిసి సమస్యను వివరించానన్నారు. దీనిపై అసెంబ్లీలో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో కొన్ని వందల కుటుంబాలు బ్రతుకుతున్నారంటే అది వారి పుణ్యమే అన్నారు. ఈనాడు రియల్ రంగం అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటుందని పేదవాని సొంతిటి ఇంటికలను నెరవేర్చలేక పోతున్నామన్నారు. రియల్ రంగంలో సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ , ఆరెంపుల సర్పంచ్ చింత మల్ల పద్మ, వెంచర్ నిర్వాహకులు ఆంజనేయ ప్రసాద్, మన్నేటి నాగేశ్వరరావు, కారం శ్రీను, షాబాద్ మాధవరెడ్డి, ఘనపరపు వీరన్న, రేచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముప్పేట దాడి చేస్తున్న మోదీ సర్కారు

- అటు ఈడీ, ఐటీ, సీబీఐ.. ఇటు గవర్నర్
- మరోవైపు ఆర్థిక, రాజకీయ కుతంత్రాలు
- బీజేపీ తీరును ఖండిస్తున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు

ఖమ్మంప్రతినిధి, నవంబర్ 10(విజయంన్యూస్): తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే టీఆర్ఎస్ ప్రభుత్వంపై ముప్పేట దాడి చేస్తుందని టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నుంచి ఈడీ, మరోవైపు నుంచి ఐటీ, ఇంకోవైపు నుంచి సీబీఐ, వేరేవైపు నుంచి గవర్నర్, కేంద్రం నుంచి సహాయ నిరాకరణ, నిధులివ్వకుండా ఆర్థిక నిరోధాలు, కనీసం అప్పైనా పుట్టకుండా ఆంక్షలు, వాట్సాప్ వర్సిటీతో అబద్ధాల రాద్ధాంతం, రాష్ట్ర పార్టీ రాజకీయ దొంగ యుద్ధం, రాజధాని హైదరాబాద్‌లో మతకలహాలు రేపే వ్యాఖ్యలు, గుప్తచరులతో కూల్చివేత కుట్ర.. ఇదీ ఇప్పుడు మన తెలంగాణపై మోదీ సర్కారు పేట్రేగి పన్నిన చక్రబంధంలో ఉందన్ని ఆరోపిస్తున్నారు. కారణమేదైతేనేం.. ధర్మపన్నాలు ప్రవచనాలు ఆగిపోయి అసలు రంగు బయటపడుతున్నది. కేసీఆర్‌ను నేరుగా, రాజకీయంగా, ప్రజాస్వామ్య బద్ధంగా ఢీకొట్టే చేవలేక, బీజేపీ మాయా యుద్ధానికి దిగింది. తెలంగాణ ఆర్థిక మూలాలను దెబ్బతీయడం, టీఆర్ఎస్‌కు ఎవరూ సహకరించకుండా దర్యాప్తు సంస్థలతో బెదిరించడం ఇందులో భాగం. కేసీఆర్ గొంతెత్తిన వెంటనే తెలంగాణ టార్గెట్‌గా మారింది. మునుగోడులో ఓటమి కాటు వేయగానే దర్యాప్తు సంస్థలకు పనిబడింది. అమిత్‌షాను కలిసిన తెల్లారే గవర్నర్ తమిళిసై షోగా మార్చేసిందని అన్నారు. దారికొస్తే దావత్.. ఎదురు నిలిస్తే ఐటీ సోదాలు.. అక్రమ కేసులు! దేశంలో నేడు ఏ మూలన చూసినా ఇదే తీరు కనిపిస్తున్నది. కేంద్రం చెప్పినట్టు విని, అణిగిమణిగి ఉంటే అవినీతి కంపులో దొర్లినా సెంటు వాసనే వస్తున్నది.. రాజకీయంగా ఎదిరిస్తే మాత్రం మల్లెపువ్వుకు కూడా మలినం అంటుతున్నది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో చూసినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరు ఇలాగే ఉన్నది. దేశాన్ని అధోగతిపాలు చేస్తున్న మోదీ ప్రభుత్వంపై తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు యుద్ధం ప్రారంభించటమే ఆలస్యం ఈడీ, ఐటీ, సీబీఐ.. ఇంకా చిన్నాపెద్ద దర్యాప్తు సంస్థలన్నీ హైదరాబాద్‌కు పయనమయ్యాయి. ఇదిగో అవినీతి అంటూ బీజేపీ అనుకూల మీడియాకు లీకులివ్వటం.. అవి రోజంతా బ్రేకింగ్ అంటూ ఫేక్ వార్తలు వదలటం పరిపాటిగా మారింది. కేరళ, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లోనూ ఇదే పద్ధతి కనిపిస్తున్నది. దక్షిణాది ప్రాంతీయ పార్టీల అధినేతలను ఏమీ చేయలేక, వారి సన్నిహితులను లక్ష్యంగా చేసుకొంటున్నట్టు కనిపిస్తున్నది. కేరళ సీఎం పినరాయి విజయన్‌కు సన్నిహితంగా ఉండే ఐఏఎస్ అధికారులను బంగారం స్మగ్లింగ్ కేసులో ఇరికించేందుకు ప్రయత్నించినట్టు ఆరోపణలున్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్ మేనల్లుడు శబరీశన్‌ను సైతం లక్ష్యం చేసుకొన్నది. తాజాగా తెలంగాణలో సీఎం కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీలో అడుగడుగునా అక్రమార్కులు, అవినీతిపరులే ఉన్నా.. వారిని కేంద్రం కంటికి రెప్పలా కాపాడుతున్నదని విపక్షాలు విమర్శిస్తున్నాయి. బీజేపీ గురివింద గింజ రీతిపై మేధావులు మండిపడుతున్నారు.

పై చదువులకు అయ్యే ఖర్చు నేనే భరిస్తా : కందాల ఉపేందర్ రెడ్డి

తిరుమలాయపాలెం, నవంబర్ 10 (విజయం న్యూస్): తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన

చదువుల తల్లికి నేను అండగా ఉండి చదివిస్తానని పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి భరోసా నిచ్చాడు పాతర్లపాడు గ్రామంలోని రాధిక తండ్రి గంగాధరి శంకర్, చిన్న వయసులోనే మరణించాడని చిన్నప్పటి నుంచి తల్లి అష్ట, కష్టాలు పడుతూ చదివించిందని ప్రస్తుతం ఖమ్మం జిల్లా సెయింట్ లారెన్స్ కళాశాల యందు బిఈడి లో మెరిట్ సీట్ వచ్చిందని పై చదువులకు వెళ్లాలంటే కష్టంగా ఉందని గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కందాల ఉపేందర్ రెడ్డికి తెలియజేయగా స్పందించి రాధిక పై చదువులకు అయ్యే ఖర్చు మొత్తం నేనే భరిస్తానని భరోసానిచ్చారు చదువు విషయంలో రాజీ పడవద్దని బాగా చదువుకుని ఉద్యోగం సాధించాలని ధైర్యం చెప్పి మొదటి సంవత్సరమునకు అయ్యే ఖర్చుకు నగదు అందించారు తల్లి కూతురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

విజయం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం

చిన్నారులను ఆశీర్వదించిన
తెరాస నాయకులు

కారేపల్లి నవంబర్10 (విజయం న్యూస్): కారెపల్లి మండలం అప్పాయి గూడెం పంచాయతీ తులిస్య తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ విజయ్, సునిత దంపతుల కుమార్తె అక్షిత చెవులు కుట్టుట కార్యక్రమం, కుమారుడి నామకరణ, అన్న ప్రసన్న మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎంపిపి మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు అజ్మీర వీరన్న లు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగొడ ఐలయ్య, డేగల ఉపేందర్, ఎంపీటీసీ సంఘం మండల అధ్యక్షుడు దారవత్ పాండ్య నాయక్, ఎంపిటిసి ఉమాశంకర్, సర్పంచ్‌లు అజ్మీర అరుణ, మాలోత్ కిషోర్, బాణోత్ మోహన్ యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి, గ్రామ శాఖ అధ్యక్షుడు వాంకుడోత్ కరణ్ సింగ్, నాయకులు భూక్య కస్నా, వాంకుడొత్ నందియా,భూక్య వాంకుడొత్ సుఖ్య,భూక్య రాంకి,మంజి నాయక్,యువజన నాయకులు రాంకీషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములు
నిత్య అన్నదానానికి బియ్యం వితరణ

కారేపల్లి నవంబర్10 (విజయం న్యూస్): కారేపల్లి మండల కేంద్రంలో స్థానిక సాయిబాబా ఆలయంలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్, తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియ జీవన్ లాల్ ల సూచన మేరకు 50కేజీల బియ్యం వితరణ చేసిన కారేపల్లి

మండల తెరాస పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాస రావు, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, ఎంపిటిసి పెద్దబోయిన ఉమశంకర్, సర్పంచ్ లు అదేర్ల స్రవంతి, బానోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్, యూత్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి యువజన నాయకులు రాంకిషోర్ నాయక్, తోగరు శ్రీను, స్వాములు పాలిక సారయ్య స్వామి, గుగులోత్ రాందాస్ స్వామి, రమేష్ స్వామి, పెద్దమ్మ సత్యం స్వామి తదితరులు పాల్గొన్నారు.

యాదవ వన సమారాధన ఉత్సవాన్ని
జయప్రదం చేయండి

- మేకల మల్లిబాబు యాదవ్

కారేపల్లి నవంబర్10 (విజయం న్యూస్): ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో ఈ నెల 13న యాదవ వన సమారాధన కార్యక్రమానికి ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ ఆధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

పిలుపునిచ్చారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం ప్రచారం నిర్వహణలో భాగంగా సింగరేణి మండల కేంద్రంలో గురువారం కరపత్రాలను పంపిణీ చేశారు. యుగాల చరిత్ర కలిగిన బలమైన గొప్పదైన యాదవ కులం ప్రపంచ వ్యాప్తంగా 4% ఉన్నారని, దేశవ్యాప్తంగా 22% ఉన్నారని భారతదేశంలో బీసీలలో అతిపెద్ద కులమైన యాదవ కులం అఖిల భారత యాదవ మహాసభ అండదండలతో, దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుందనీ, ఎంతోమంది రాజకీయ నాయకుల్ని పండితుల్ని మేధావుల్ని తయారు చేసిందనీ, ఇదంతా యాదవుల సంఘటితం వలన సాధ్యపడిందని పేర్కొన్నారు. యాదవులను చైతన్యం చేయాలనే సదుద్దేశంతో కార్తిక యాదవ్ వన సమారాధన ఉత్సవాల్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యాదవ్ వన సమారాధన ఉత్సవానికి జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, మేకల కుమార్ ఇమ్మడి తిరుపతిరావు, ఇమ్మడి సీత, మారబోయిన రామచంద్రయ్య, తోకల సాయి పెద్ది బోయిన సురేష్, ఇదిగాని సాయి, బచ్చలకూరి ఉపేందర్, ఇదిగాని ఉపేందరు, డేగల ఉపేందర్, తోకల సతీష్, పాలిక లింగయ్య, వీరన్న సతీషు పాలిక ముత్తయ్య, నల్లమాద రమేష్ మేకల మల్లయ్య, కేత మల్ల శీను, పాలిక వీరయ్య, రదబోతు రాము, తోకల సాయి, పాలిక శీను, అరికెల సాయి జిట్టబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిజాన్ని నిర్భయ వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుండా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు, కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేదు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాథపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఆర్గనైజర్ చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

మధిరలో ఎంపీ నామ విస్తృత పర్యటన

- పలు కుటుంబాలకు నామ పరామర్శ

ఖమ్మం,మధిర, బోనకల్, నవంబర్ 10(విజయంన్యూస్): టీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం కూడా ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మధిరలో పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు.మధిర పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఐజక్ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను, వంకాయలపాటి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కోనా జగదీష్ కుటుంబాన్ని, వంకాయలపాటి కృష్ణమూర్తి కుటుంబాన్ని, యన్నం సుంకిరెడ్డి, షేక్ కరీం, చెన్నంశెట్టి గోవర్ధన్ తదితర కుటుంబాలతో పాటు దెందుకూరు లో

కొడవటి.మధుసూధన్ రావు కుటుంబాన్ని ఎంపీ నామ పరామర్శించి, సానుభూతి తెలిపారు.మృతులకు సంతాపం తెలిపారు. మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. మృతుల పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా నామ మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు,తన్నీరు రవికుమార్, మధిర మున్సిపల్ చైర్మన్ లతా జైపాల్, పార్టీ ప్రముఖులు పల్లబోతు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీను బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, కూనం నాగేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు, తన్నీరు హరీష్, తదితరులు పాల్గొన్నారు.

లింగనబోయిన పుల్లారావు ఆధ్వర్యంలో..

ఆర్డీవో ఆఫీస్ ముట్టడి

కల్లూరు నవంబర్10 (విజయం -న్యూస్): బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థులకు సంబం ధించిన ఫీజుల బకాయిలను వెంటనే చెల్లిం చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణ య్య ఆదేశాల మేరకు గురువారం సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు ఆర్డిఓ కార్యాలయంనీ ముట్టడి కార్యక్రమానీ చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ముటడిని ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులు ఆపకూడదని,ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్ బకాయిలు చెలిం చాలిని ప్రభుత్వాన్ని

కోరారు.రాష్ట్రంలో ఉన్న టువంటి విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను పక్కనపెడితే నేడు రాష్ట్రంలో చదువుకుంటున్న టువంటి విద్యార్థులకు ఏళ్ల తరబడి ఫీజులు బకాయిలు చెల్లించకుండా ఈ విధంగా ఇబ్బంది పెట్టడం పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని,ఆర్థిక ఇబ్బందులతో ఏ విద్యార్థి చదువులకు దూ రం కాకూడదని పేదింటి పిల్లలు కూడా ఐఏఎస్‌లుగా, ఐపీఎస్ లుగా,డాక్టర్లుగా,ఇంజనీ ర్లుగా ఉన్నతమైన చదువులు చదవాలని, రాష్ట్రంలో ఎస్సీ.ఎస్టీ విద్యార్థులకు ఏ విధంగా అయితే పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తున్నారో..అదేవిధంగా బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రీఎంఎస్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డిఓ కి మెమోరండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిన్నవల్లి రంగారావు,ప్రతిభ విద్యాసంస్థల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామాల ప్రసాద్, అధ్యాపకులు అంజి బాబు, విద్యార్థిని, విద్యా ర్థులు,తల్లాడ మండల అధ్యక్షులు గోవింద శ్రీనివాస్, పెనుబల్లి మండల అధ్యక్షులు కర్రి కమలాకర్, వేంసూర్ మండల అధ్యక్షులు విలాసకవి వెంకటపతి రాజు,కల్లూరుమండల ప్రధాన కార్యదర్శి మేడేపల్లి వెంకటాచారి, చెన్నూరు గ్రామ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ యాదవ్,అనంత రాజేష్,రఘునాథ్ బంజర గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకట నాగరాజు, కల్లూరు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎనుముల శివ,వార్డు సభ్యులు నరసింహారావు,నాయ కులు బాలకృష్ణ,విజయ్,ప్రసాద్,కృష్ణ, చెన్నా రావు,నాయకులు తిప్పారెడ్డి నరసింహారావు, మునిగంటి కిషోర్,బాడిస భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త మేడేపల్లి సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్‌కు వినతి

ఏన్కూరు, నవంబర్ 10(విజయం న్యూస్): మండల పరిధిలోని కొత్త మేడేపల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం కలెక్టర్ విపి గౌతమ్‌కు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొత్త మేడేపల్లి గ్రామస్తులు బుధవారం వినతి పత్రం

అందజేశారు. గ్రామానికి వెంటనే విద్యుత్, రహదారి సౌకర్యాలు కల్పించాలని, మూతపడ్డ బాల వేలకు పాఠశాలను తెరిపించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్య క్రమంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గె కృష్ణ, వజ్జా రామారావు, దొంత బోయిన నాగేశ్వరావు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల ఐక్యతను మరింత అభివృద్ధి చేస్తాను: డేగల సురేష్

- మండల అధ్యక్షుడిగా ఎన్నిక

తల్లాడ నవంబర్ 10 విజయం న్యూస్: తల్లాడ మండల యాదవుల సంఘం నూతన అధ్యక్షుడిగా డేగల సురేష్ ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక ఆర్బి గార్డెన్‌లో నిర్వ హించిన 17 గ్రామాల యాదవుల కమిటీతో ఎలక్షన్ నిర్వహించి డేగల సురేష్‌ను యాదవుల సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా రాగం పంపాద్రి, గౌరవ సలహాదారులుగా గుమ్మవల రాజ్, గౌరవ అధ్యక్షులుగా చల్లా వెంకటేశ్వరరావు, రాజ మండ్రి పాపారావు, గోరంట్ల వెంకటేశ్వరరావు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజులలో యాదవ సంఘాన్ని మంచి స్థాయిలో నిలబెడతానని, సంగం యొక్క అభివృద్ధికి ఐక్యతకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 గ్రామాల కు సంబంధించిన యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాలు కూలుస్తున్న కేంద్రం

- కుట్ర రాజకీయాలు తిప్పి కొట్టాలి
- విభజన రాజకీయాలతో అప్రమత్తంగా ఉండాలి
- కేసీఆర్ గుణపాఠం చెప్పారు
- కేసీఆర్‌కు అండగా ఉండాలి
- బోనకల్ మండలంలో సిమెంట్ రోడ్లు ప్రారంభించిన ఎంపీ నామ

ఖమ్మం, బోనకల్, నవంబర్ 10(విజయంన్యూస్): కేంద్రంలోని పార్టీ కుల, మతాలు, అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టి, విభజన రాజకీయాలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ జాగరూకతతో అప్రమత్త మవ్వాలని టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్

సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు.బోనకల్ మండలం కలకోట లో గురువారం బీటీ రోడ్డుకు ఎంపీ నామ, ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్థానిక స్థానిక ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నామకు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. పూలు చల్లి, గ్రామం లోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నామ మాట్లాడుతూ



కేంద్రంలోని పార్టీ అప్రజాస్వామిక రాజకీయాలు వల్ల ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన రాష్ట్రాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. తెలంగాణా ప్రభుత్వాన్ని కూల్చే%శీ%దుకు చేసిన కుట్రలను మన నాయకుడు, సీఎం కేసీఆర్ సమర్థవంతంగా తిప్పికొట్టారని అన్నారు. కేంద్రంలోని పార్టీ ప్రజా ఓటు తో గెలిచే సత్తా లేక దొడ్డిదారిన ప్రజా ప్రభుత్వాలను దొడ్డి దారిలో కూలుస్తుందని నామ ధ్వజమెత్తారు.అందరం సమైక్యమై కలసి మెలసి ఉంటూ కేసీఆర్ అండతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. జిల్లాలో మధిర నియోజకవర్గం తో సహా రూ.123 కోట్లతో 26 అభివృద్ధి పనులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, పార్టీ బోనకల్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, నాయ కులు బంధం శ్రీనివాసరావు, సుధాకర్, జానకిపురం సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు, కలకోట, మోటమర్రి, నారాయణపురం, తదితర గ్రామాల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణపై బీజేపీ కుట్రలు చేస్తోంది

- వల్లబీలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎంపీ నామ

(ఖమ్మం-విజయంన్యూస్): కేంద్రంలోని బీజేపీ పార్టీ కులాలు, మతాలు, అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టి, విభజన రాజకీయాలు చేస్తుందని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. ముదిగొండ మండలం వల్లబి గ్రామంలో ఎంపీ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న

సిమెంట్ రోడ్డుకు టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం సాయంత్రం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన భారీ సభలో ఎంపీ నామ బీజేపీ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ పట్ల ప్రజలు జాగరూకతతో అప్రమత్తంగా ఉండాలని ఎంపీ నామ అన్నారు. బీజేపీ పార్టీ చేస్తున్న అప్రజాస్వామిక రాజకీయాలు వల్ల ప్రజా స్వామ్యబద్ధంగా గెలిచిన రాష్ట్రాలకు ఇబ్బందులు వస్తున్నాయని మండి పడ్డారు. దేశంలో ఏ పార్టీ అధికారం లో ఉండకూడదు.. ఆ పార్టీ ఒక్కటినే అధికారంలో ఉండాలంటా... ఇదెక్కడి న్యాయ మని నామ ప్రశ్నించారు. ప్రజల సంపూర్ణ మద్దతు తో గెలిచిన తెలంగాణా ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేసి, భంగ పడ్డారని పేర్కొన్నారు.మన నాయకుడు, సీఎం కేసీఆర్ సమర్థ వంతంగా బీజేపీ కుట్రలను ప్రజల మద్దతు తో తిప్పికొట్టారన్నారు. గెలిచే సత్తా లేక ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన ప్రభుత్వాలను దొడ్డి దారిలో బీజేపీ కూల్చడం దారుణమని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో అంతా సమైక్యతతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసు కుంటుంటే చూసి ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని నామ తెలిపారు.ఎన్నికలొస్తున్నాయంటే ఆ పార్టీ వాళ్ళ వచ్చి ఏదేదో చెబుతారు.. ఏవేవో మాట్లాడతారని అన్నారు. ఇటు వంటి వారి

విషయంలో మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో జరగని అభివృద్ధి 8 ఏళ్లలో ఒక్క తెలంగాణాలోనే జరిగింది...ఇది సహించలేకనే ఆటంకాలు సృష్టిస్తున్నారని తెలిపారు.

దేశంలో ఎక్కడా.. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమం తెలం గాణా రాష్ట్రంలో జరగడం చూసి మిగతా రాష్ట్రాల ఎంపీలు ఆశ్చర్య పోయారని నామ అన్నారు.తెలంగాణా అభివృద్ధి, సంక్షేమం మా రాష్ట్రాల్లో కూడా కావాలని ఆ రాష్ట్రాల ఎంపీలు అడుగుతుండడం బిజేపికి కంటగింపుగా మారిందని ఎంపీ నామ చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నుంచి నామ సమక్షంలో టీఆర్ఎస్ చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సభలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు పోట్ల వెంకట ప్రసాద్, ఎంపిపి సామినేని హరిప్రసాద్, పసుపులేటి దుర్గ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, దిశ సభ్యురాలు లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

పినపాక నియోజకవర్గ అభివృద్ధి రేగాకాంతారావుతోనే సాధ్యం

- మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని
- మండల అభివృద్ధిలో యువత ముఖ్యభూమిక పోషించాలి
- బూర్గంపహాడ్ మండలం యూత్ ఇంచార్జ్ హర్ష నాయుడు

బూర్గంపహాడ్, నవంబర్ 10(విజయం న్యూస్): భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండలలోని ఇరవెండిలో జరిగిన సమావేశం లలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర పోషించాలని.నియోజకవర్గ అభివృద్ధి

ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమని యువత మొత్తం రేగా కాంతారావు అడుగులు అడుగు వేసి ముందుకు సాగాలని యువతకు మండల అధ్యక్షుడు గొనెల నాని సూచించారు.ఇర వెండి గ్రామంలో తుమ్మల ఎత్తిపోతల పథకం చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య ముఖ్య అతిథిగా,టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అధ్యక్షతన ఇర వెండి లో జరిగిన గ్రామ యూత్ కమిటి సమావేశంలో పినపాక నియోజక యూత్ సభ్యులూ మండల యూత్ అబ్జర్వర్ ఇంచార్జ్ హర్ష నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత భాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు. అనంతరం నాని మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మన మండలంలో పినపాక నియోజకవర్గం లోనే యూత్ రోల్ మోడల్‌గా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇరవెండి గ్రామ యూత్ కమిటినీ ఎన్నుకోవడం జరిగింది.... అధ్యక్షుడిగా బానోత్ బలరాం, ప్రధాన కార్యదర్శి గా ఐతిరాజు సాగర్, వైస్ ప్రెసిడెంట్‌లుగా శ్రీరామ్ సతీష్, పోనుగంటి విజయ్ కుమార్ లను గ్రామ యువత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ యూత్ మండల అధ్యక్షులు గోనెల నాని, ప్రధాన కార్యదర్శి యడమ కంటి సుధాకరరెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్లూరి పల్లి వంశీ కృష్ణ , స్థానిక సర్పంచ్ కొరసా లక్ష్మీ, మండల వైస్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి ,నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల కోటి పూర్ణ చంద్ర, సారపాక టౌన్ యూత్ అధ్యక్షులు లక్ష్మీ చైతన్య రెడ్డి, విద్యార్థి విభాగ నాయకులు వంశీ, సారపాక టౌన్ యువజన నాయకులు జై చంద్ర, ఖాదర్, మండల యూత్ నాయకులు తోకాల సతీష్, కోట రమేష్ ,మందా ప్రసాద్, సుధాకర,పవన్, యువత తదితరులు పాల్గొన్నారు

రెడ్డిమల్ల వెంకటేశ్వర్లకు విప్లవ జోహార్లు

తిరుమలాయపాలెం, నవంబర్ 10 (విజయం న్యూస్): తిరుమ లాయపాలెం మండలం తెట్టెలపాడు గ్రామంలో గురువారం తెల్ల వారుజామున రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు, అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు మరణ వార్త తెలుసుకున్న న్యూడెమోక్రసీ నాయకులు

భౌతికయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, గ్రామ పెద్దలు బిల్లగిరి ధనుంజయ్, గుంటి పుల్లయ్య, పెరాల శ్రీకాంత్ ఉన్నారు.

సంతాప కార్యక్రమములో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు అనేక సంవత్సరాలుగా పార్టీ వైపు ఆకర్షితుడై ఉన్నా డని వారు గీత కార్మిక సంఘంలో పనిచేశాడని వారి కుమారుడైన నరేందర్, పార్టీలో చాలా క్రియాశీలకంగా పని చేస్తూ నేటికీ కూడా గ్రామ కమిటీ సభ్యుడుగా కొనసాగుతున్నాడని పార్టీలో క్రియా శీలకంగా పనిచేసే అటువంటి వారిలో వెంకటేశ్వర్లు ఒకరని అటువంటి వారు మన మధ్య లేకపోవడం పార్టీకి ఆ గ్రామానికి చాలా తీరని లోటని సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో కుమారుడు రెడ్డిమల్ల నరేందర్, కోడలు రెడ్డిమల్ల ఎల్లమ్మ, కోటేశ్వరరావు, ఈర్ల నాగేశ్వరరావు, బొమ్మగాని వెంకన్న, బొమ్మగాని నరసింహారావు, పేరాల వెంకన్న, రమేష్ తదితరులు నివాళులర్పించారు.

విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం

అయ్యప్ప పడిపూజలో పొంగులేటి

కల్లూరు: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం రాత్రి కల్లూరు మండలంలోని కల్లూరు పట్టణం, కప్పలబంధం గ్రామాల్లో జరిగిన అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. స్వాములందరితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పెనుబల్లి మండలంలోని గణేష్ పాడు, కొత్తకారాయిగూడెం గ్రామాల్లో జరిగిన పడిపూజ లోనూ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి "చెక్కులు పంపిణీ"

తిరుమలాయపాలెం, నవంబర్ 10 విజయం: న్యూస్ తిరుమ లాయపాలెం మండల కేంద్రంలో నేడు శుక్రవారం పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తారు మండలంకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన

షాది ముబారక్ మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఎండిఓ కార్యాలయానికి వచ్చి చెక్కులను తీసుకోవాలని కోరారు

పాఠశాలకు తాళాలు వేసి

మండుటెండలో నిరసన

తిరుమలాయపాలెం, నవంబర్ 10 (విజయం న్యూస్): తిరుమ లాయపాలెం మండల పరిధిలోని గురువారం కాకరవాయి గ్రామంలో 150 మంది విద్యార్థులు చదువుకొనుచుండగా వారికి విద్య బోధించుటకు ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్ని తరగతులకు ఒక ఉపాధ్యాయుడే వీధులను నిర్వహిస్తున్నాడని గ్రామస్తులు ఆందోళనకు దిగారు ఒక్క టీచర్ మాత్రమే విద్యా బోధన చేస్తున్నారని కాకరవాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాల ముందు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రు

లతో గ్రామస్తులు కలిసి పాఠశాల మెయిన్ గేట్ కి తాళాలు వేసి నడిరోడ్డుపై రాస్తారోకా చేస్తూ ఆందోళనకు దిగారు అధికారులు వచ్చి స్పందించేంత వరకు రోడ్డుపై పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా మండుటెండలో రాస్తారోకో చేశారు విద్యార్థులకు సరియైన విద్య బోధన అందేలా ఉన్నత అధికారులు చొరవ తీసుకోవాలని విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు దండాలు పెడుతూ నిరసన తెలియజేశారు.

ఓటర్ జాబితా పరిశీలించుకోవాలి

- తహశీల్దార్ భగవాన్ రెడ్డి

బూర్గంపహాడ్, నవంబర్ 10(విజయం న్యూస్): ఓటర్ జాబితా సవరణ 2023లో భాగంగా ముసాయిదా ఓటర్లు జాబితా మండలంలోని 57 పోలింగ్ కేంద్రాలలో ప్రచురించామని తాసిల్దార్ భగవాన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు ప్రజలు అన్ని పోలింగ్ కేంద్రాల నందు అందరూ ఓటర్ జాబితాని పరిశీలించుకొని మీ ఓటును సరిచూసుకోవాలని ఆయన తెలిపారు.ఒకవేళ లేని యెడల

కొత్త ఓటు కొరకు ఫామ్ 6 లో మీరు నివాసం వుండే ఏరియా మారిన ఫామ్ 8 నందు ఆన్లైన్లో కానీ సంబంధిత బిఎల్ఓ ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా ప్రతీ ఫామ్6 బి ద్వారా మీ ఆధార్ ను ఓటుకు లింక్ చేసుకోవాలని ఆయన సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అశ్వాపురం, నవంబర్ 10, (విజయం న్యూస్): ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని మొండికుంట, నెల్లిపాక, బంజర, రామచంద్రాపురం

గ్రామాల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కమటం సురేష్ ,డైరెక్టర్లు కాసరబాద సందీప్, పినికేశీ సుధాకర్ రెడ్డి , కోడి వెంకన్న , మండ్రు వెంకట రామకృష్ణ, రామచంద్రాపురం ఎంపీటీసీ గాదె జయ, రైతులు బిక్కసాని సత్యనారాయణ, గొర్రె ముచు వెంకట రమణ, ఒబిలినేని వెంకట రమణ, అక్కిన ఉమా మహేశ్వర రావు, మాసిరెడ్డి వెంకట రెడ్డి, వేల్పుల వెంకన్న, సీఈఓ కుంజ రామారావు, సిబ్బంది, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపరిపాలనలో విఫలం
- ధరలను నియంత్రించే నాథుడే కరువైయ్యారు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకే సారి రైతు రుణమాఫీ
- రూ.500కే గ్యాస్, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం
- రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలన ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- విలేకర్ల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

తల్లాడ, నవంబర్ 10: ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, ప్రజల కోసం, ముందు చూపుతో పరిపాలన అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిత్యావసర ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని, క్రైమ్ నియంత్రణ లేకపోవడం వల్ల పట్టపగలే హత్యలు, ఆత్యాచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పేదలకు అందాల్సిన గ్యాస్ ధరను అమాంతంగా పెంచేశారని, రైతులకు రుణమాఫీ చేయలేకపోవడమే కాకుండా రైతులకు అందాల్సిన సబ్సిడిలను మొత్తం ఎత్తేశారని, ఎరు వులు, విత్తనాలపై, పురుగుల మందులపై ధరలను విఫరీతంగా పెంచే శారని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్రంలో ప్రజా పరిపాలనను గాలికి వదిలేసి పెట్టుబడిదారులను పెంచి పోచిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పెద్ద దోపిడి ధరణి పోర్టల్ అని , తద్వారా బడారైతులకు, భూస్వాములకు మేలు జరిగిందని, నిరుపేద రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో పేదవారికి వైద్యం, విద్య అందే పరిస్థితి లేదని, పైసలతో కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిం దన్నారు. అందుకే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు ఆశీర్వదిస్తే నిత్యావసర ధరలను నియం త్రణలోకి తీసుకోస్తామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, ఒకే సారి రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రకటించారని తెలిపారు. రైతులకు అందాల్సిన సబ్సీడీలన్నింటిని మళ్లి పున:ప్రారంభిస్తామని, రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎరువులు, విత్తనాల ధరలను తగ్గించి రైతులకు అందుబాటు ధరలకు విక్రయాలు చేస్తామని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో క్రైమ్‌ను నియంత్రించి, హత్యలు, ఆత్యాచారాలు లేకుండా చర్యలు తీసుకుంటామని రాహుల్ గాంధీ హామినివ్వడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడికి విద్య, వైద్యం కార్పోరేట్ అందిస్తామని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. కచ్చితంగా గ్యాస్ ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించి గ్యాస్ రూ.500కే అందిస్తామని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. అలాంటి అద్భుతమైన పథకాలను ప్రజలకు అందించేందుకు సిద్ధమైన రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని ప్రజలు ఆశీర్వ దించాలని, రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభి స్తున్న ప్రభు త్వాలకు పుల్ స్టాఫ్ పెట్టి కాంగ్రెస్ పార్టీని ప్రజలందరు ఆశీర్వదించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ప్పార్టీ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీలను జనంలోకి తీసుకెళ్లాలని, గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేయాలని కోరారు. వీలుంటే కరపత్రాలను వేయించాలని, వాటిని ప్రజలకు పంపిణి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, తల్లాడ, వైరా మండల అధ్యక్షులు కాపా సుధాకర్, నర్సిరెడ్డి, నాయకులు హరినాథ్ తదితరులు హాజరైయ్యారు.

బిలీఫ్, ప్రశాంతి హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్
- డిఎంఅండ్ హెచ్ఓ మాలతికి వినతి

ఖమ్మం, నవంబర్ 10(విజయం న్యూస్): ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, నిబంధనలకు వ్యతిరేకంగా హాస్పిటల్స్ నడుపుతున్న వైరా రోడ్ లోని బిలీఫ్ హాస్పిటల్, మరియు ప్రశాంతి హాస్పిటల్స్ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్స్ ను వెంటనే మూసివేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భిలీప్,ప్రశాంతి హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక డి ఎం అండ్ హెచ్ ఓ మాలతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ గతంలోనే ప్రశాంతి హాస్పిటల్ పై చర్యలు తీసుకున్నట్లు ఇప్పుడు కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హామీ హామీ ఇచ్చారు. బిలీఫ్ ఆస్పటల్ మీద కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలో పాటించిన ఆస్పటల్ పైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బిలీఫ్ ప్రశాంతి హాస్పిటల్స్ పైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కనీసం పార్కింగ్ లేకుండా, ఫైర్ పర్మిషన్లు లేకుండా,ల్యాబులు, సరైన సిబ్బంది లేకుండానే హాస్పిటల్స్ రన్ చేస్తూ , వేల రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. ల్యాబ్ లో పేరుతో, మెడిసిన్స్ పేరుతో, ప్రజల దగ్గర ఎట్లాంటి షరతులు లేకుండా డబ్బులు దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వెంటనే ప్రభుత్వం నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. బిలీఫ్, ప్రశాంతి హాస్పిటల్ పై చర్యలు తీసుకోకపోతే సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ వినతి పత్ర కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శీలం వీరబాబు, కూరపాటి శ్రీను, కొంగర నవీన్, రావులపాటి నాగరాజు, వర్షిత్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన మండల ఇంచార్జ్ మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు

బూర్గంపహాడ్, నవంబర్ 10(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని రైతు వేదిక నందు తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన గురువారం నాడు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సమావేశానికి హాజరైన బూర్గంపాడు మండల ఇంచార్జ్ మణుగూరు మండల జడ్పిటిసి పోశం నరసింహారావు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల పని చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ పార్టీగా అభివృద్ధిలో దూసుకు వెళుతున్నదని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తదితర అంశాల మీద సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల ఇంచార్జ్, మణుగూరు మండలం జడ్పిటిసి పోశం నరసింహారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ పని చేస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సైనికుల పనిచేయాలని తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ పార్టీగా అభివృద్ధిలో దూసుకు వెళుతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత

కార్యకర్తలపై ఉన్నదన్నారు, సీఎం కేసీఆర్ సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అదేవిధంగా పినపాక నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కోట్లాది రూపాయలు నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు, మన నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని వారు తెలియజేశారు. అనేక మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. పార్టీలో అందరు కలుసుకొని పని చేయాలని సూచించారు. పార్టీ అనుబంధ సంఘాల సమావేశాలు నిర్వహించి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు, నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకి ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా తెలియజేయాలని సూచించారా అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, సొసైటీ చైర్మన్ బిక్క సాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి, బెల్లంకొండ రామారావు, పోడియం నరేందర్,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ, మొండెద్దుల వెంకటేశ్వర్ల రెడ్డి, చెన్నం రవి, యడమ కంటి ఝాన్సీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారాల వేణు, కురసం వెంకన్న, దుప్పటి రమణ, గుర్రాల సుదర్శన్,ధన గురి నాగేశ్వరరావు, తుంగ నాగయ్య,తుమ్మల జానకి, బొప్పన బాలమ్మ, కోడెం వెంకటేశ్వర్లు,లకావత్ వాల్య, షేక్ సుభాని, తేజావత్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



కామేపల్లి నవంబర్ (విజయం న్యూస్): పొన్నెకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ శిలాసాగరపు కోటయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన కుమార్తె ఉప సర్పంచ్ కుమారి శిలాసాగరపు రజిత - శివకృష్ణల వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెల వసంతరావు, నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, దండుగుల నాగయ్య, వార్డ్ మెంబర్స్ కుర్ర శ్రీకాంత్, గుగులోతు వీరన్న, పంచాయతీ కార్యదర్శి గుగులోతు నెహ్రూ, వడియాల వెంకటరెడ్డి, నూకల శ్రావణ్, శిలసాగర్ నాగేశ్వరావు, దోమకొండ కాశయ్య, మాలపోలు చంద్ర శేఖర్, నూకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలలో అభివృద్ధి పనులు చేయాలి

- ఇల్లు నిర్మించుకొని చాలాకాలం అవుతున్న ఇప్పటివరకు ఇంటి పన్నులు కట్టించుకోకపోవడం బాధాకరం
- సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు
- ఇంటి పన్నులు కట్టించుకొని కాలనీలను అభివృద్ధి చేయండి

బూర్గంపహాడ్, నవంబర్ 10(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీలో కొత్త ఇల్లు కట్టుకొని ఇంటి పన్ను లేక ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికి ఇంటి పన్ను ఇవ్వాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు గురువారం సారపాక పంచాయతీ ఆఫీస్‌లో పావని ఠాగూరు బిల్ కలెక్టర్లకు మెమోరాడ%శీ% ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సారపాక మేజర్ పంచాయతీలో రాజీవ్ నగర్, గాంధీనగర్, సుందరయ్య నగర్, భాస్కర్ నగర్ కొత్త కాలనీ, శ్రీరాంపురం కాలనీలో వందలాదికొత్త ఇల్లు నిర్మించుకొని చాలాకాలం అవుతున్న ఇప్పటివరకు ఇంటి

పన్నులు కట్టించుకోకపోవడం బాధాకర0 గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయం ముఖ్యంగా ఇంటి పనులు వల్ల నేనని వెంటనే ఇంటి పనులు కట్టించుకొని కాలనీలో అభివృద్ధి పనులకు అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. చాలా కాలనీలో రోడ్లు డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇంటి పన్నులు వసూలు చేసి మాకు రోడ్లు డ్రైనేజీ లేయండి అని సారపాక ప్రజల తరఫున సిపిఐ పార్టీడిమాండ్ చేస్తుది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్ నగర్ కోడిగుడ్లు అట్టల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

- గురువారం మోతే ఎదుర్ల వాగు, సారపాక పెద వాగు,దోమల వాగు, కెన్నెరసాని బూర్గంపాడు పరిధిలోని 46 కిలో మీటర్ల వరకు ముంపు పై సర్వే

బూర్గంపహాడ్, నవంబర్ 10(విజయం న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ముఖ్య మంత్రిగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పోలవరం ప్రాజెక్టు కోసం సర్వే చేసిన సరిహద్దులను గురువారం ఉమ్మడి రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేసి సరిహద్దులలో జెండాలను పాతారు. పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన కలిగే ముంపుప్రభావం ఎంతమేరకు ఉందని అంచనా వేసేందుకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ-సి.డబ్ల్యు.సి,అలాగే

ఉమ్మడి రాష్ట్రాల నీటిపారుదల శాఖ నిపుణులు,అధికారులు ఆధ్వర్యంలో ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన బూర్గంపహాడ్, పరిసర ప్రాంతాల ను సర్వే చేసినారు. ఈ ఏడాది జులై-ఆగస్టులో మునుపెన్నడూ లేనివిధంగా భారీగా వరదలు రావడం,రోజులుకొద్ది ప్రజలు నీళ్ళల్లోనే ఉండటం వలన ప్రాజెక్టు నిర్మాణంలోనే ఈ తరహాలో ఉంటే భవిష్యత్తులో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ముంపు బాధితుల పరిస్థితి పై అధ్యయనం చేసేందుకు నిపుణులు,

అధికారులు నేతృత్వంలో ఉమ్మడి రాష్ట్రాల బాధితుల స్థితిగతులపై సర్వే చేస్తున్నారు. గురువారం మోతే ఎదుర్ల వాగు,సారపాక పెద వాగు,దోమల వాగు, కెన్నెరసాని బూర్గంపాడు పరిధిలోని 46 కిలో మీటర్ల వరకు ముంపు నీరు పై సర్వే చేశారు.

ఈ కార్యక్రమంలో ఈఇ వెంకటేశ్వరరావు, ఈఇ రాంప్రసాద్, డిఈ శ్రీనివాస్,జెఇ గణేష్ నాయక్, ఆంధ్రప్రదేశ్ పి.ఐ.పి. హెచ్.డబ్ల్యు ధవలేశ్వరం సర్కిల్ ఏఇ రమణ, డిఈ దామోదర్,డిఈ పుల్లారావు, ఏఈ పరమానందం తదితరులు పాలుగోన్నారు.